నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | ఫిబ్రవరి 17, 2024 | www.navatelangana.com

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ- మిడ్జిల్



మండలంలోని చిల్వేర్ యూఎ ఎస్ పాఠ శాలలో విద్యా ర్థులు శుక్ర వారం ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలను బోధి ంచారు. ప్రధానోపాధ్యాయులు శ్యామల మాట్లాడుతూ ఉపా ధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంతో మంది విద్యా ర్థులను ఉన్నత శిఖ రాలకు చేర్చేది ఉపా ధ్యాయులే అని కొని యాడారు. విద్యార్థి దశలో ఒక్క రోజు ఉపా ధ్యాయులే తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయులైన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు సూచించారు. కార్యక్రమంలో, చైర్మన్ బాలస్వామి , గురు ప్రసాద్, వెంకటయ్య , హర్యా, శ్రీలత ,రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

పుర కమిషనర్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల నూతన పుర కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జడ్చర్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ బదిలీపై వెళ్లడంతో నూతనంగా నియామకమైన ఎస్ రాజయ్య ను జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బోక్క రాఘవేందర్ ,ఎం హరీశ్వర్ రెడ్డి, రఘు లు కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం వారు కమిషనర్‌తో జడ్చర్ల పట్టణంలో ఏలాంటి సమస్యలు లేకుండా ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేయాలన్నారు.

కార్మికుల సమ్మె సక్సెస్

బీసీ కులగణాంకాలపై కాంగ్రెస్ నాయకుల హర్షం

నవతెలంగాణ - మహబూబ్ నగర్



అసెంబ్లీలో బీసీ కుల గణాంకాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయనికి శ్రీకారం పుట్టినందున మహబూబ్ నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. శుక్రవారం తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్ మాట్లాడుతూ బీసీ కులాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాహుల్ గాంధీగారు భారత్ జోడోయాత్రలో ఇచ్చిన మాటని ఈరోజు నిలబెట్టుకోవడం తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ లందరూ కూడా హర్షిస్తున్నారు. ఇందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గానికి రాష్ట్ర ఎమ్మెల్యేలందరికీ ఎమ్మెల్సీల అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కేంద్రంలో కూడా బీసీ కులగరణ చేయాలని రాహుల్ గాంధీ నిర్ణయించారు.తప్పకుండా రేపు జరగబోయే ఎలక్షన్లో భారీ విజయం సాధించి దేశవ్యాప్తంగా కూడా కులగరణ చేయడం జరుగుతుంది కనుక బీసీ లందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉంది రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు మరింత చేరువవుతుందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు మీడియా సెల్ కన్వీనర్ సిజే బెన్‌హర్ సీనియర్ నాయకులు హరినాథ్ ,కిరణ్ కుమార్,మహిళ నాయకురాలు శోభారాణి, అంజి యాదవ్, నక్క శీను శేఖరు జోగు రమేష్ శేఖర్ బాలు ముదిరాజ్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

మున్సిపాలిటీ బడ్జెట్ పై చర్చ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ మున్సిపాలిటీ బడ్జెట్ పై శుక్రవారం చైర్మన్ చాంబర్లు సమావేశమైన అధికారులు ప్రజాప్రతిని కలిసి బడ్జెట్ పై చర్చించారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కమిషనర్ మహేశ్వర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు ఇంజనీర్లు ఈ చర్చలో పాల్గొన్నారు. పట్టణంలో సంవత్సర కొద్దీ పెండింగ్లో ఉన్న దుకాణాల కిరాయి వసూలు మిగతా అంశాలపై చర్చ ఇచ్చారు.వచ్చే ఏడాదికి ఏ అంశాలపై ఖర్చు పెట్టాలి బడ్జెట్ ఎంత అవసరం ఉంటుంది అంశంపై చర్చించినట్లు చైర్మన్ తెలిపారు.

పీఎఫ్‌ఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేయాలి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



సీపీఎస్ విధానాన్ని దానికి మూలమైన పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలపింగ్ అథారిటీ చట్టాన్ని రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని మణికొండ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పెన్షనర్లకు కూడా ప్రమాదకరమేనని కేంద్ర ప్రభుత్వం దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాలుగా ఆదాయపు పన్ను స్లాబులు సవరించలేదని పరిమితి పెంచలేదని దీనివలన వేతన జీవులు ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుం న్నారని వాపోయారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహమాన్ మాట్లాడుతూ జి.ఎస్‌టి. కారణంగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటున్నాయని వాటిని తగ్గించడం వల్ల ప్రజలందరికీ మేలు జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ధరలు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సవిత,కళ్యాణి, శ్రీరాములు,మధుసూదన్, మత్స్యంధర్,దీప్తి, జగదీశ్, శ్రీనివాసులు,అరుణ, శివకుమారి, రాధమ్మ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సం. విద్యార్థులకు నిర్వహించిన ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ తెలిపారు. శుక్రవారం ఆయన జీవిత కళాశాలలో నిర్వహిస్తున్న ప్రాక్టికల్ పరీక్షలను పరిశీ లిం చారు. ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ జనరల్ విద్యార్థులకు 20 మార్కులు, ఒకేషనల్ విద్యార్థులకు 10 మార్కులకు గాను పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం 9 గం.కు ప్రారంభమయ్యే ఈ పరీక్షకు ప్రతీ 50 మంది కి ఒక బ్యాచ్ చొప్పున పరీక్ష నిర్వహించారని ఈ ఆంగ్లం పరీక్షలో కమ్యూనికేషన్ ఫంక్షన్, జస్ట్ ఎ మినట్, రోల్ ప్లే, రికార్డ్ కు 4 మార్కుల చొప్పున 20 మార్కులకు గాను పరీక్ష నిర్వహించారు. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలతో పాటు ఆంగ్ల భాషలో మాట్లాడడానికి విద్యార్థుల్లో ఉండే భయాన్ని దూరం చేయడానికి ఇంటర్ బోర్డు ఈ ప్రణాళిక ను రూపొందించిందని అన్నారు. బోర్డు నిబంధనల మేరకు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు పలు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ , ప్రైవేటు కళాశాలలను సందర్శించి కళాశాలల్లో నిర్వహణా తీరుతెన్నులను బోర్డు అధికారులకు తెలియకేసారు. డీఐఈఓ, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ కార్యాలయ సిబ్బంది పరీక్షలను పర్యవేక్షించారు.

అఖిలేశ్వర్ రెడ్డికి ఘన సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన జీకే మాస్టర్ షోటోకాన్ బ్లాక్ బెల్ట్ కరాటే విద్యార్థి అఖిలేశ్వర్ రెడ్డిని శుక్రవారం జిల్లా, కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాల ఆవరణలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ జి.క్రిష్ణయ్య మాట్లాడుతూ తమ షోటోకాన్ విద్యార్థి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికకావడం సంతోషంగా ఉందన్నారు. చైర్మన్ రవికుమార్ మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల పోలీస్, ఇతర ఉద్యోగాలకు సంబంధించి ఫిట్ నెస్ పరీక్షలకు ఎంతో ఉపయో గపడుతుందన్నారు. సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ జీకే షోటోకాన్ ఆధ్వర్యంలో స్థానిక డైట్ కళాశాల మైదానంలో అఖిలేశ్వర్ రెడ్డి కరాటే శిక్షణ పొందారని , పోలీస్ ఉద్యోగానికి ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అఖిలేశ్వర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని మరింత యువత పోలీస్, ఇతర ఉద్యోగాలకు ఎంపికకావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అలీముద్దీన్, పవన్, కళ్యాణ్, రిశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె సక్సెస్

- కార్మిక కర్షక లోకం రోడ్లపై భారీ ర్యాలీ
- కార్పొరేట్ కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీని గద్దె దించాలి
- ప్రజా సంఘాల నాయకులు హాజరు
- తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసనలు

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా పలు ప్రాంతాలల్లో నిరసనలు చేశారు. మోడీ హటావో దేశ్‌కి బచావో అంటూ కార్మిక కర్షక లోకం రోడ్లపై నినాదిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.శుక్రవారం దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శనగా తెలంగాణ చౌరస్తాలో నిరసన సభ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రామ్మోహన్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, విజయబాబు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంక టేష్, టీయన్‌టీయూసి జిల్లా నాయకులు ధన్వాడ రాములు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు కష్టజీవులకు కష్టాలు కడగండ్లు మిగిలాయని .కార్మిక హక్కులను హరించడం. పని గంటలు పెంచడం. కార్మిక చట్టాలను కార్పొరేట్లకు యాజమాన్యాలకు పెట్టుబడుదరులకు అనుకూలంగా మార్చడం .కనీస వేతనాలు అమలు చేయకపోవడం, పెన్షన్ ఇవ్వకపోవడం. కార్పొరేట్లకు వంతపాడి కష్టజీవుల సంపదను దోచిపె డుతున్నాడని. మోడీ పాలనలో పెట్టుడి దారులు కార్పొరేట్లకు లాభాలు చేకూర్చడం, కార్మికులు, కష్టజీవులు, రైతులు వ్యవసాయ కావలీలకు కడగండ్లు మిగిలాయని. ధరలకు పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం. రైతులకు మద్దతు ధర ఇవ్వకపోవడం.అమెరికాకు అనుంగు శిష్యుడుగా మారి భారత దేశ ప్రతిష్టను దిగజార్చారని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగన్ని ప్రైవేటీకరించి కార్పొరేట్లకు లాభాలు చేకూర్చి, దేశ సంపదను కొందరి చేతుల్లో పెట్టాడని. సంపద కేంద్రీకృతంగా మారి పేదలు కార్మికులు, రైతులు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వారు తీవ్రంగా ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎర్ర నరసింహులు ప్రభాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వరదగాలన్న ,ప్లంబర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ముక్తార్ ఖాన్ ,టైల్స్ అండ్ గ్రానైట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రవి నాయక్ ,బిల్డింగ్ పెయింటర్స్ యూనియన్ నాయకులు విశ్వనాథం, హమాలీ యూనియన్ నాయకులు గోనెల ఆంజనేయులు, యాదగిరి, వెంకటేష్, రాజు ,గోపాల్, గోవర్ధన్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య తదితరులు మద్దతుగా ప్రసంగించారు. గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ ,భువన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు పడాల వెంకటయ్య, వరద లక్ష్మయ్య, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్ ,పట్టణ నాయకులు రాజ్ కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి గణేష్, బాలు ,వెంకట్ రాములు, హనుమంతు ఆశా వర్కర్ సీనియర్ నాయకులు పద్మ మధ్యాహ్నం భోజన సంఘం నాయకురలు ఖైరునిసా, సిద్ధమ్మ అంగన్వాడి యూనియన్ నాయకులు నర్సమ్మ రాధమ్మ పాల్గొన్నారు.



వనపర్తిలో నిలిచిన వాహనాలు ...

హన్వాడ : మండలంలో దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతమైంది ఈ కార్యక్రమానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్షుడు ధర్పల్లి బాలకృష్ణయ్య హాజరై మాట్లాడారు గ్రామపంచాయతీ వర్కర్స్ ను మల్టీపర్పస్ వర్కర్స్ గా సమంజసం కాదన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని పెంచిన ధరలకు అనుగుణంగా 26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ మండల ఉపాధ్యక్షులు తిమ్మన్న ,తిరుపతయ్య, వెంకటయ్య ,అంజయ్య, రాములు,రంగయ్య, హనుమంతు ,చిన్నయ్య ,కేశవులు, ఉల్లప్ప నరసింహులు, బుచ్చన్న రాములు రైతులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : దేశానికి పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ 10 ఏళ్ల పాలనలో కార్మికులకు కర్షకులు తీవ్రంగా నష్టం జరిగిందని నాయకులు ఆరోపించారు. శుక్రవారం జాయింట్ ఫ్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఐదు మండలాల అంగన్ వాడి టీచర్స్, ఆశా వర్కర్లు,గ్రామ పంచాయతీ,హమాలీ, భవన నిర్మాణ, ఆటో కార్మికులు ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ యందు ఇప్ప జిల్లా కార్యదర్శి సమ శివుడు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్ వి.కురుమూర్తి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొండారెడ్డి మాట్లాడుతూ అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత్ వెలిగిపోతుంది, అచ్చాదిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మ నిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలిచ్చినా ఏమి వరుగలేదన్నారు.వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేసే కుట్రలు బిజెపి ప్రభుత్వం పన్నుతున్నదన్నారు. కూలీలకు జీవనాధారంగా ఉన్న ఈ పథకానికి బడ్జెట్ తగ్గించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు నిరాకరిస్తున్నారు. ప్రతి వ్యక్తికి 200 రోజులు పని 600 రూపాయలు రోజువారి వేతనం ఇవ్వాలని డిమాండ్. చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శివారెడ్డి, ఆటో సంఘం నాయకులు రాము అత్యధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

బాలానగర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన ఉమ్మడి మండలం అంగన్వాడీ టీచర్లు. ఆశా వర్కర్లు శుక్రవారం బాలనగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తమకు రోజురోజుకు గుర్తింపు లేకుండా పోతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజాప్రతినిధులకు వేతనాలు పెంచాలని ధర్నాలు రాస్తారోకోలు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మహబూబ్‌నగర్ జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్ అన్నారు. ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తమ పిల్లల లాగా పాఠశాలలు నడుపుతూ అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లకు గుర్తింపు లేకుండా పోయిందని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు తమకు రావాల్సిన న్యాయబద్ధమైన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు వినతి పత్రాన్ని అందజేశారు.

మిడ్జిల్ : కార్మికుల, అర్షకుల రైతుల సమస్యలు పట్టించుకోకుండా ప్రధానమంత్రి నరేంద మోడీ కార్పొరేటు శక్తుల కొమ్ముకాస్తూ పేద ప్రజల నడ్డి విడుస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, రైతులు, గ్రామపంచాయతీ వర్కర్లు మండల కేంద్రంలో రాస్తారోక ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో బతుకుతున్న రైతులు కూలీలుకు ఉపాధి లేకుండా నరేంద్ర మోడీ చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల కోసం ప్రజలందరూ ఐక్యమత్యంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీలు పోరాటం ద్వారా ఉపాధి హామీ పథకం చేస్తే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని తెలిపారు. 2014లో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు మేరకు రైతులు పండించిన పంటకు ఎం ఎస్ పి చెల్లిస్తామని ఆమె ఇచ్చి బిజెపి ప్రభుత్వం నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. అంతకుముందుకు తహసీల్దార్ కార్యాలయం నుండ భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధు, అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది రాణి ,విజయలక్ష్మి, అంజమ్మ, చుక్కమ్మ ,భాగ్య, యాదయ్య, వెంకట్ రెడ్డి, వివిధ గ్రామాల చెందిన గ్రామ పంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల: ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు కార్పొరేట్లకు కారు చౌకగా ధారా దత్తం చేస్తున్నారని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌లో భాగంగా జడ్చర్ల స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం ఆవరణలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య,పి జగన్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు పది సంవ త్సరాలు పూర్తి చేసుకున్నది కానీ పేదలు, సంఘటిత కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు కర్షకుల మీద ఎక్కడ కూడా చిల్లిగవ్వంత ప్రేమ లేదన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు కార్పొరేట్లకు కారు చౌకగా ధారా దత్తం చేస్తున్నారని ఆరోపించారు. విమానయానం, రైల్వే ,షిప్ యార్డ్స్ ,ఎయిర్పోర్ట్స్, తపాలా, టెలిఫోన్‌ఎక్స్ఛేంజ్ ,ఇన్సూరెన్స్ ఇలా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సభ అనంతరం అంబేద్కర్ కళా భవనం నుంచి ర్యాలీగా సింగల్ గడ్డ ఇందిరా గాంధీ చౌరస్తా మీదుగా నేతాజీ చౌరస్తాలో ప్రసంగించి కార్యక్రమాన్ని ముగించినారు. కార్యక్ర మంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి జగన్, సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు భాగీ కృష్ణయ్య, వసియా బేగం ,ఎండి మున్నా ఎల్‌ఐసి అధ్యక్షులు శ్రీనివాస్ అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు సరోజ రాజ్యలక్ష్మి ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు నరసమ్మ సునీత మయూరి, నసీమా జీపీ కార్మికులు ఎండి పాషా, చెన్నయ్య శ్రీనివాసులు, వీవోఏ సంఘం అలివేల రమాదేవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.





హన్వాడలో మాట్లాడుతున్న నాయకులు ..



పాన్‌గల్‌లో..



జడ్చర్లలో..





కొత్తకోటలో..





మహబూబ్‌నగర్‌లో..



జడ్చర్లలో..



మిడ్జిల్‌లో..

ఇసుక అనుమతులు రద్దు చేయాలి

- ఎంపీపీ సుదర్శన్
- ఇసుక తరలిస్తే తగ్గుతున్న భూగర్భ జలాలు
- సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నా వైనం
- రాజకీయ కోణంలో చూడకుండా ఇచ్చిన ఇసుక అనుమతులను రద్దు చేయించాలి

నవతెలంగాణ - మిడ్జిల్



ప్రభుత్వము దుందుభి వాగు నుండి ఇసుక అనుమతులను విరమించుకోవాలని దుందుభి వాగు నుంచి ఇసుక తరలిస్తే భూగర్భ జలాలను పడిపోయి సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని ఇచ్చిన ఇసుక అనుమతులు రద్దు చేయాలని ఎంపీపీ సుదర్శన్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీపీ చాంబర్లో స్థానిక టీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో దుందిబి వాగు నుండి ఇచ్చిన ఇసుక అనుమతులను వెంటనే రద్దు చేయాలని అన్నారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గతంలో ఉన్న కలెక్టర్ అనుమతులు ఇవ్వగా అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు. అనంతరం స్థానిక రైతులు అందరు కలిసి ఇసుక అనుమతులు రద్దు చేయాలని అప్పటి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కోరగా స్పందించి వెంటనే అనుమతులు రద్దు చేయించారు. కానీ మల్లి ఎన్నికల ముందు సిజ్ చేసిన ఇసుకను ఇప్పుడు ఉన్న కలెక్టర్ ఆన్‌లైన్ ద్వారా టెండర్ వేయగా మల్లి సదరు గుత్తేదారు టిప్పర్లు, హిటచిలు తెచ్చి ఇసుక తరలించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు తిప్పలను అడ్డుకున్నారని తెలిపారు. మొన్న జరిగిన ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ఎమ్మెల్యే గ్రామంలో ఉన్న బొడ్రాయి పైన ఒట్టు వేసి అయ్యవారిపల్లి గ్రామం నుండి ఒక చెంచా ఇసుకను తీసుకుపోనివ్వను అని గ్రామస్తులకు మాట ఇచ్చి, మళ్లీ అనుమతులు ఎలా ఇప్పిస్తారని ప్రశ్నించారు. ఇసుకను అడ్డుకుంటున్న గ్రామస్తులను, రైతులను, భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకోమని రైతుల పక్షాన టీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డబ్బులు తీసుకున్నాడని నిరాధార ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. కానీ మానాయకుడు లక్ష్మారెడ్డి ఎక్కడ ఒక్కరూపాయి తీసుకోలేదని, నిరంతరం ప్రజల కోసమే పని చేశారని తెలిపారు. కాని మీరు ఇసుక అనుమతులతో సంబంధం ఉందనడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. రాజకీయ కోణంలో చూడకుండా ఇచ్చిన ఇసుక అనుమతులను వెంటనే రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మండల నాయకులు నర్సింహా రెడ్డి,మల్లేష్ ముదిరాజ్,యువత విభాగం మండల అధ్యక్షుడు పట్నం బంగారు, సోషల్ మీడియా అధ్యక్షుడు మంద భీమ్ రాజ్, టౌన్ అధ్యక్షులు ఎదుల జగన్ గౌడ్,గోపాల్ ముదిరాజ్, సురేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
శనివారం | ఫిబ్రవరి 17, 2024 | www.navatelangana.com

నూతన పోస్ట్ ఆఫీస్ ప్రారంభం

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని నూతన భవనం లో నిర్మించిన పోస్ట్ ఆఫీస్ ను మహబూబు నగర్ పోస్ట్ ఆఫీస్ సూపర్డెంట్ సలీం శుక్రవారం ప్రారంభించారు. ఇట్టి పోస్ట్ ఆఫీస్ గతంలో కొన్ని సంవత్సరాల క్రితం శిథిలావస్థలో ఉండి, వర్షపు నీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భంలో ఐటి పోస్ట్ ఆఫీస్ ను తాత్కాలికంగా శ్రీవాణి ఫంక్షన్ పక్కకు మార్చబడినది. ,పాత పోస్ట్ ఆఫీస్ ను పూర్తిగా తొలగించి అదే ప్రదేశంలో నూతన భవనాన్ని నిర్మించారు. ఇట్టి నూతన భవన ప్రారంభోత్సవం శుక్రవారం ప్రారంభించారు. ఇప్పటినుండి నూతన భవనంలో పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో అమర చింత రోడ్డు నందు గల నూతన పోస్ట్ ఆఫీస్ నందు సేవలు కొనసాగుతాయని పోస్ట్ మాస్టర్ ప్రతాప్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పోస్ట్ మాస్టర్లు , పట్టణ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి డిఎస్పీగా జె వెంకటేశ్వరరావు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి డిఎస్పీగా జే వెంకటేశ్వరరావు నారాయణపేటలో డి సిఆర్‌బి నుంచి వనపర్తికి డిఎస్పీగా వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తిని అయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్య పరిష్కరించే దిశగా హామీ ఇస్తూ బాధితులకు ధైర్యాన్ని కల్పిస్తూ విధులను నిర్వర్తించాలని విధులలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని దీర్ఘకాలికంగా పెండింగ్ ఉన్న కేసులను పూర్తి చేయాలని ఆమె సూచించారు

ఎస్ఐకి ఘన సన్మానం



వీపనగండ్ల; వీపనగండ్ల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై నందాకర్ ను రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం. సిఐటియు, కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు, ఏం కృష్ణయ్య మహబూబ్ పాషా, వ్యవసాయ కార్మిక సంఘం వి కృష్ణయ్య, సిఐటియు మండల కన్వీనర్ బాల గౌడ్, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మురళి నాయకులు రవి ప్రసాద్ ఆయా సంఘాల నాయకులు ఆర్, మౌలాలి ఎం, వెంకటస్వామి, ఖాజా హుస్సేన్, ఈశ్వర్ ,ఆశన్న, బత్తుల రాముడు ,రామన్ గౌడ్, రామకృష్ణ, వెంకటస్వామి, నాగరాజు, తిరుపతయ్య, రామకృష్ణ, రాముడు ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు

ఎంపీడీవో శ్రీనివాసరావుకు ఘన సన్మానం



వీపనగండ్ల; ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోగా పనిచేసిన కథలప్ప బదిలీలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాకు వెళ్లడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు అదనపు ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయనను, ఉపాధి హామీ పథకం, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శేఖర్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్ అమీర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, రాజశేఖర్, రాజు నాయక్, బాల శేష ,కురుమయ్య, శ్యాంసుందర్, నరేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



మదనాపురం; మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నాడు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థులలో జిల్లా విద్యాశాఖాధికారిగా చందన,ప్రధానోపాధ్యాయురాలిగా రమ్య,20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా,ఒకరు వ్యాయామ ఉపాధ్యాయులుగా,ఇద్దరు స్వీపర్లతో ఏర్పడి పాఠశాలలో విద్యాబోధన చేపట్టారు. ఉత్తమంగా ప్రతిభను కనపరచిన వారికి పాఠశాల హెచ్ఎం పావనం చంద్రశేఖర్ బహుమతులను అందించి మాట్లాడారు.విధ్యార్థులు శ్రద్ధతో చదువుకుని లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.అందుకు తల్లితండ్రులు ప్రోత్సాహం కల్పించాలని కోరారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి కృష్ణయ్య,సిబ్బంది మన్య నాయక్, మమతా రెడ్డి, కిరణ్ కుమార్, ఐఈఆర్పి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్

పార్లమెంట్ సీటును బీసీలకు కేటాయించాలి

వీపనగండ్ల ; మహబూబ్నగర్ పార్లమెంట్ సీటును బీసీలకు కేటాయించాలని, పాలక ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకుకు మాత్రమే పరిమితం చేస్తున్నారని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బురుగు పల్లి కృష్ణ యాదవ్ అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని నివేదిత డిగ్రీ కళాశాలలో అడిగితే వచ్చేది శూన్యం పోరాడితే అధికారం సంబంధించిన పోస్టర్లను విద్యార్థులతో కలిసి, బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బురుగుపల్లి కృష్ణ యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కంటే తెలంగాణ రాష్ట్రంలోనే బీసీలు ఉద్యోగ రాజకీయ రంగాల్లో అగ్ర వర్ణ పాలకుల కుట్ర వల్ల వెనక్కి నెట్టు వేయబడుతున్నారని అన్నారు .75 సంవత్సరాల గణతంత్ర దేశంలో కనీసం మౌలిక వసతులు కూడా నేటికీ అందని వేలాది బీసి కులాలు ఉన్నాయన్నారు. జనాభా దా మాషా ప్రకారం బీసీలు పాలనలో వాట పొందినప్పుడే, వెనుకబడిన కులాల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల్లో బీసీలను ఓట్ల కోసం బిసి జపం చేశారు తప్ప సీట్ల కేటాయింపులో రాజకీయ పార్టీ కూడా సామాజిక న్యాయం పాటించలేదని మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 8 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేసి నా బండారి శాంతి కుమార్ ను కాదని 2014- 19 పార్లమెంట్ ఎన్నికలకు ముందు బిజెపి పార్టీలోకి వలస వచ్చిన అగ్రకుల నాయకులకు మహబూబ్నగర్ పార్లమెంట్ సీటు కేటాయించి ఆయనకు తీరని అన్యాయం చేశారని, బిజెపి ,కాంగ్రెస్, బి ఆర్ఎస్ పార్టీలు మహబూబ్నగర్ పార్లమెంట్ సీటును బీసీలకు కేటాయించాలని, లేనియెడల ఆయా పార్టీల అభ్యర్థులను ఓడించడానికి బీసీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు గొడుగు నరసింహులు కుమార్ యాదయ్య కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంచి నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నవ తెలంగాణ - వనపర్తి

వచ్చే వేసవి కాలంలో ఏ ఒక్క గ్రామ పంచాయతీలో మంచినీటి సమస్య రాకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఐడి.ఒసి. ప్రజావాణి హాల్లో ప్రత్యేకాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ ఫండ్స్ తో గ్రామపంచాయతీ పనులు పూర్తి చేసి మంచినీటిని ప్రతి ఇంటికి అందించాలని తెలిపారు. ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని సోమవారంలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను సూచించారు. తెలంగాణకు హరితహారం లో భాగంగా నర్సరీలలో జర్మనేషన్ తక్కువగా ఉన్నచోట పెంచాలని తెలిపారు. జర్మనేషన్ 90 శాతం ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. లేబర్ వెజ్ పెంచాలంటే కుంటల్లో, చెరువులతో పాటు కాలువలలో పూడికతీత పనులను, అటవి శాఖ భూముల్లో ఉపాధిహామీ పనులు చేపట్టాలని తెలిపారు.ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి సంబంధించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వాటిని పరిశీలన చేసి మొదటి స్థాయి నమోదు పూర్తి చేయాలన్నారు. మొదటి స్థాయి పరిశీలన అనంతరం తరువాత స్థాయిలో కలెక్టర్ లాగిన్ కు చేరుతుంది అన్నారు. దీనికి సంబంధించి చివరి తేదీ అంటూ ఏదీ లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంచిత గాంగ్వర్, ఉమాదేవి, యాదయ్య,నాగేంద్ర, మిషన్ భగీరథ ఈఈ మేఘా రెడ్డి, పాల్గొన్నారు.

కేంద్ర బిజెపి ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం

- దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బందును ఉద్దేశించి ప్రసంగిస్తున్న
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి.జబ్బార్



పాన్‌గల్‌లో..

నవతెలంగాణ -పాన్‌గల్

పాన్గల్ మండల కేంద్రంలో శుక్రవారం సిఐటియు. రైతు సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం. కెవిపిఎస్. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాన్గల్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిర్వహిస్తున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ బంధు కార్యక్రమానికి సిఐటియు పానగల్ మండల కన్వీనర్ సూర్యవంశం రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేటు మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్ సీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాలను ఇంటింటికి వెళ్లి క్యాంపియన్ నిర్వహించి. దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, చారిత్రాత్మకమైన రైతంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరహిస్తూ రైతులకు రాతపూర్వకంగా హామీలు ఇచ్చింది. ఈ కాలంలో వాటిని అమలు చేయక వ్యవసాయ రంగాని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నది. సహకార రంగాన్ని నిర్వీరం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నది. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించలేదు. ఆందోళన సందర్భంగా చనిపోయిన 750 రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. ఉపా చట్టం పేరుతో రైతు నాయకుల పై అక్రమ కేసులు బనాయించి జైళ్ళలలో పెడుతున్నది. వామపక్షాల ఒత్తిడి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచేందుకు పూనుకుంటున్నది. బడ్జెట్లో క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నది. కనీస మద్దతు ధరల కంటే తక్కువకు అమ్మడం వల్ల ఏటా రైతులు నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నారు. రైతులు పెట్టిన పెట్టుబడిదాకా అప్పులు తీరక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఏటా 10 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వీటిని నిర్వహణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. దేశవ్యాప్తంగా కౌలు రైతుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వారి రక్షణకు కేంద్రం బిజెపి ప్రభుత్వం. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలో సగానికి పైగా కౌలు రైతులవే ఉంటున్నవి. ఏటా దేశంలో 9 కోట్ల ఎకరాల్లోని పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన చట్టాలు చేయటానికి నిరాకరిస్తున్నాయి. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారెంటీ చేసి చట్టం చేయాలి. పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలి. 60 ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్స్ ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్లన్ రద్దు చేయాలి. విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసహరించాలి. కనీస వేతనం 26వేల రూపాయలు. మరియు పెన్షన్స్ 10000 రూపాయలు అందరికీ చెల్లించాలి. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి పని రోజులను 200 పెంచాలి. రోజుకు 800 కనీస వేతనం ఇవ్వాలి. రైల్వే, రక్షణ, విద్యుత్ సహా ప్రభుత్వ రంగ సంస్థలను. పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటీకరణ చేయరాదు. ధరల పెరుగుదలను అరికట్టాలి. ఆహార వస్తువులు. నిత్యవసరంలో పై జీఎస్టి ని ఉపసంహరించాలి. పెట్రోల్ డీజిల్ కిరోసిన్ వంటగ్యాస్ లపై కేంద్రం ఎక్సైంజ్ సుంకం తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను పిడిఎస్ విస్తరించాలి. 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలి. ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.ఈ సభకు చాగాపూర్ ఎంపీటీసీ సుబ్బయ్య మద్దతు ఇచ్చి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు గంధం భగత్. వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేణు. ఎం వెంకటయ్య. గొర్రెల మేపకదారుల సంఘం డైరెక్టర్ దేవేందర్. ప్రజా సంఘాల మండల కన్వీనర్ జీ వెంకటయ్య. రైతు సంఘం జిల్లా నాయకులు జంబులయ్య. సిఐటియు జిల్లా నాయకులు బాలకిషన్. అంగన్వాడి యూనియన్ నాయకులు శారద, అలివేల, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శ్యామల, మహేశ్వరి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు. సుగ్రీవుడు, యాదగిరి. ఐకెపి వివో ఎల్ ఎ మండల అధ్యక్షులు రాజయ్య గౌడ్. పాన్గల్ మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీలకు సంబంధించిన అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, గ్రామపంచాయతీ, ఐకెపి వివో ఎల్ ఎ, రైతు సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు

పెబ్బేరు ; ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందును విజయవంతం చేశారు .ఫిబ్రవరి 16 శుక్రవారం పెబ్బేరు మండల కేంద్రంలో మార్కెట్ యార్డు నుండి కొల్లాపూర్ చౌరస్తా వరకు సిఐటియు ఐఎఫ్టియుసి ఆధ్వర్యంలో కార్మికుల భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక సమ్మె - గ్రామీణ బంద్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారాలోకి వచ్చి 10.సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజాల సమస్యలను పరిష్కరించలేదు భారత్ వెలిగిపోతుంది. అచేదిన్ అయేగా.విశ్వగురు. ఆత్మనిర్భర్ భరత్. మేకిన్ ఇండియా వంటి. మోసపూరిత నినదలిచ్చిన ఏమి ఒరగలేదు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చినారు. నేడు ఉద్యోగ కల్పన పోయింది . నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుల నిజ వేతన వేతనాలు 20% తగ్గిపోయాయి ప్రపంచంలో 125 దేశాలలో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉంది అన్నారు. మన అభివృద్ధిలో 191 దేశాలలో ఇండియా 132వ స్థానంలో ఉంది హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోషం జీవన సూచి 2023 ప్రకారం 180 దేశాలలో భారత్ 160 స్థానంలో ఉంది... బిజెపి నరేంద్ర మోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థలు లాభాలు గరిష్ట స్థాయికి చేరాయి. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుంది. ఊహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% శాతం వాటాలు తెగనమ్ముతునది. నేషనల్ మనిటైజేషన్ పైపులైన్ ఎన్ఎంపి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రవేటికరిస్తున్నది. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్ పెన్షన్ నిధులను ప్రవేట్ ఇన్సూరెన్స్ మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతున్నది సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేల వేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నది కార్మికులు మధ్యతరగతి ప్రజలలో అత్యధికలు పాలసీదార్లుగా ఉన్న (ఎల్ఐసి) వాటలను అమ్మేందుకు తెగ బడింది కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్వీర్యం చేస్తున్నది ఈ విధానలు ఉద్యోగుల భద్రతతో పాటు దేశ ఆర్థిక స్వాలంబనకై ముప్పు తెస్తున్నాయి అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కార్డులను తెచ్చింది కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి పలికింది సమ్మె హక్కులను కాలరాస్తున్నది పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నది తిరిగి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెస్తుంది కాంటాక్ట్ లేబర్ విధానాన్ని అన్ని రంగాలలో మరింత పెంచి శ్రమదోపిడికి గురి చేస్తున్నది కనీస వేతనం నెలకు 26.000/- నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదు కోట్లాదిమంది కార్మికులకు వర్తింపజేసే ఈపీఎస్ పెన్షన్ నెలకు 10.000/- రూపాయలు పెంపు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ఓ పి ఎస్ ను పునరుద్ధరణను వ్యతిరేకిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 8వ పే కమిషన్ నియమించకుండా జోక్యం చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు శీను హవాజ్ జిల్లా కన్వీనర్ పెద్దకాజా రైతు సంఘం జిల్లా నాయకులు భాస్కర్ వెంకటస్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవన్న సిఐటియు జిల్లా నాయకులు ఉషన్న రాములు అంగన్వాడి యూనియన్ నాయకులు రాధా శాంతాబాయి ఆశ యూనియన్ నాయకులు జ్యోతి సుజాత మున్సిపల్ యూనియన్ నాయకులు రాములు రాజు అయూబ్ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు అనీఫ్ లక్ష్మన్న రాములు శివ అమలు యూనియన్ నాయకులు భాస్కర్ గౌడ్ బాలరాజ్ ఐఎఫ్టియు నాయకులు అప్పర్ శేఖర్ రెడ్డి బిసన్న తదితరులు పాల్గొన్నారు.

చిన్నంబావి ; దేశవ్యాప్త గ్రామీణ బంద్ సందర్భంగా శుక్రవారం మోదీ కార్మిక,వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ చిన్నం బావి మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మద్దూరు వెంకటేష్ గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ...కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు.రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వటం లేదని విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో రోజు కూలి రూ. 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకానికి ప్రతి ఏటా నిధులు తగ్గిస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పరిధినాన్ని 12 గంటలకు పెంచటం సరికాదన్నారు. కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా, యువత, ఉద్యోగ, నిరుద్యోగ వ్యతిరేక విధానాలు బిజెపి అవలంబిస్తూ.. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతోందన్నారు. ధరలు, నిరుద్యోగం, పేదరికం, ఆర్థిక అసమానతలు పెరిగాయన్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మతం, దేశభక్తి పేరుతో, ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని తిరగబడి పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో %వాఫీక్ష్మి% జిల్లా. కార్యదర్శి ఎం.ఆది, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మద్దూరి వెంకటేష్, అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు గోవిందమ్మ, ఆశ వర్కర్ల అధ్యక్షురాలు లక్ష్మీదేవి,ఐకేపీ అధ్యక్షులు నరసింహ, అలిపాష కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ; ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో శుక్రవారం గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా పట్టణాలలో ప్రదర్శన ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఆత్మకూరు పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం నుండి గాంధీజీ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ, విధానాలను ప్రతికరించడానికి కార్మికులు కర్షకులు, కోట్లాది ప్రజానీకం సన్నద్ధం అవుతున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ ఏస్ రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు, అమరచింత మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జి ఏస్ గోపి, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుచ్చన్న, ఏఐటియుసి నాయకులు రాబర్ట్ ,ఐఎఫ్ టీ యు నాయకులు ప్రసాద్, హనుమంతు, రాజు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు ,ఉపాధిహామీ కూలీలు ,గ్రామపంచాయతీ కార్మికులు ,మున్సిపల్ కార్మికులు ,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.అమరచింతలోలి అమర చింత పట్టణంలో శుక్రవారం ఉదయం బస్టాండ్ నుండి పురవీధుల గుండుగా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడారు. ఇట్టి రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ,బందుకు మద్దతు ఇచ్చాయి , ఐటి బందుకు ప్రత్యక్షంగా పాల్గొనడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ,కార్పొరేట్లకు ప్రజా సంపదలను దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా పేర్కొన్నారు .ఇట్టి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గోపి, ఆర్ ఎన్ రమేష్, ఐ ఎఫ్ టీ యు జిల్లా కోశాధికారి రాజు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు భాస్కర్ , ఏటీ పీకే అధ్యక్షులు రాజన్న ,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిబ్ ఖా, డిఆర్వేయు రాష్ట్ర నాయకులు అబ్రహం , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్, టిఆర్ఎస్ నాయకులు నాగభూషణం గౌడ్, అంగన్వాడీ టీచర్లు ,ఆశా కార్యకర్తలు,వివిధ ప్రజాసంఘాల నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం ; కేంద్ర బిజెపి ప్రభుత్వ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ శుక్రవారం నాడు మదనపురం మండల కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ గా ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి గ్రామీణ బందును విజయవంతం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి .విజయలక్ష్మి మాట్లాడారు. పదేండ్ల పాలనలో నరేంద్ర మోడి ప్రభుత్వంలో పద్ధతి ఏ మాత్రం మారలేదన్నారు. ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న కేంద్ర ప్రభుత్వం నేడు ఉద్యోగ కల్పన పడిపోయేల చేసిందన్నారు.నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ఠ స్థాయికి చేరిందన్నారు. ప్రపంచంలోని దేశాలలో భారత్ 111వ స్థానంలో ఉందని సూచించారు.ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధి కార్మికు కుటుంబాలు పెరిగిపోతున్నాయని గుర్తు చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్ల పరం చేస్తున్నదని, అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు.కనీస వేతనం నెలకు 26,000 వేల రూపాయలను నిర్ణయించేందుకు బిజెపి ప్రభుత్వం అంగీకరించడం లేదని వాపోయారు.ప్రతి వ్యక్తికి 200 రోజుల పని దినాలు కల్పిస్తూ , రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి మాట్లాడుతూ... దేశంలో ఎన్ఈపి న్యూఎడ్యుకేషన్ పాలసీ 2020 తీసుకురావడం జరిగిందని,ఈ పాలసీ అమలు అయితే పేద మధ్యతరగతి విద్యార్థులు నష్టపోతారన్నారు.అదేవిధంగా విద్యార్థి రంగం సర్వనాశనమైతదన్నారు. వెంటనే విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని,ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది .ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చీర్ల ప్రసాద్ ,మండల అధ్యక్షుడు చిరంజీవి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాములు, పిఎన్ఎం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ఎన్పిఆర్డి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నయ్య,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మన్యం, విష్ణు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి.. అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షురాలు శారద, ఆశ వర్కర్ మండల అధ్యక్షురాలు అనసూయ,గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు రాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల; రైతు కార్మిక సమస్యలు పరిష్కరించాలని చేస్తూ డిమాండ్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు, కెవిపిఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ బంద్ కార్మిక సమ్మె విజయవంతమైంది. మండలంలోని వివిధ రంగాల కార్మిక కార్మికులు అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, హమా లి కార్మికులు, ప్రజా సంఘాల కార్యకర్తలు నాయకులు మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా నుండి గ్రామంలో విధుల గుండా ర్యాలీ నిర్వహించారు అనంతరం బస్టాండ్ చౌరస్తాలో రైతు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం రంగాన్ని నిర్వీర్యం చేసి శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తుందన్నారు కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాల కు అందరూ కలిసి భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందన్నారు. రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం కృష్ణయ్య, ఎండి మహబూబ్ బాషా, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నిరంజన్ ,వి .కృష్ణయ్య, నాయకులు ఆర్, మౌలాలి, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మురళి నాయకులు రవి ప్రసాద్ సిఐటియు మండల కన్వీనర్ బాలగౌడ్ నాయకులు బాలకృష్ణ రంగస్వామి ఆశన్న రాముడు సుగుణ భాయ్, సుజాత, రేణుక ఈశ్వరయ్య శ్రీను అశోక్ రెడ్డి సత్యం రైతు సంఘం నాయకులు ఎం వెంకటస్వామి, ఖాజా హుస్సేన్, శేఖర్ రెడ్డి వెంకటేశ్వర్ల గౌడ్ నాయకులు రామకృష్ణ నవీన్ డివైఎఫ్ఐ నాయకులు నాగరాజు పిఎన్ఎమ్ నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో..



మదనాపురంలో..



ఆత్మకూరులో..



వీపనగండ్లలో..



చిన్నంబావిలో..

ప్రజా సంఘాల నాయకులు రాస్తారోకో

వీపనగండ్ల; ఢిల్లీలో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం లాటి చార్జి కి నిరసనగా మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో రైతు సంఘం,కెవిపిఎస్,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు సంఘం మండల అధ్యక్షులు ఎండి, మహబూబ్ భాష మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించడం జరిగిందని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో రైతుల ఆందోళన చేపడుతుంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతులపై భాష వాయు,లాటి చార్జి చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. కేంద్ర ప్రభుత్వానికి రైతులు తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ఖాజా హుస్సేన్, రవి ప్రసాద్, శ్రీనివాసులు, బుచ్చన్న, పెద్ద రజాక్ మియా, చిన్న షాల్, భాను, రాముడు, హనుమంతు, బుచ్చన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | ఫిబ్రవరి 17, 2024 | www.navatelangana.com



కంప చెట్లను తొలగింపు

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో గత 5ఏళ్లుగా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోక పోవడంతో విపరీతంగా కంపచెట్లు, పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి విషపురుగులకు ఆవాసంగా మారిపోయింది. విష పురుగుల ప్రభావంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బంది భయభ్రాంతులకు గురవుతున్నారు. దీంతో విషయం తెలుసుకున్న కోడేరు యువజన సంఘం నాయకులు శుక్రవారం వారి సొంత ఖర్చులతో జేసీబీ సహాయంతో కంపచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ కరీం(బాబు), మాజీ ఎంపీటీసీ బద్దుల శ్రీనివాస్ యాదవ్, యువజన సంఘం అధ్యక్షులు పోడేండ్ల సురేష్, ఉపాధ్యక్షులు చామంతి రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జేసీబీ తిరుపతయ్య పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్‌ల వితరణ

కందనూలు : జిల్లా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గగ్గలపల్లి కృష్ణా కాటన్ మిల్ ఆవరణలో తాడూర్ మండలంలోని ఆరు గ్రామాలు సిర్సవాడ, భల్లాన్‌పల్లి, గోవిందాయిపల్లి, అంతారం, ఐతోల్, ఏటిదర్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలు, నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల, గడ్డంపల్లి ఉన్నత పాఠశాలలకు ముఖ్య అతిథి మాజీ గవర్నర్ రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేసారు. అనంతరం మాజీ గవర్నర్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఎండాకాలం సమీపిస్తుండంతో మంచి నీటి నిల్వ కొరకు వాటర్ ట్యాంక్‌లు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు హకీం విశ్వప్రసాద్, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రాచూరి వెంకటరాజు, లగిశెట్టి కోదండ రాములు, తెప్ప శ్రీను, ప్రేమ కుమార్ రెడ్డి, సభ్యులు వెంకట కృష్ణా రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, భాస్కర్, గోవింద రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, రాజవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ



బిజినేపల్లి : మండలంలోని యూపీఎస్ గుడ్లనర్వలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. యుగంధర్‌రావు ఎంఈఓగా, ఏ.శివకుమార్ ప్రధానోపాధ్యాయునిగా, ఉపాధ్యాయులుగా సంజయ్ కుమార్, పవన్, కావేరి, పూజ 28 మంది విద్యార్థులు వ్యవహరించారు. చక్కగా బోధన చేసిన భాను మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి సాయికు మార్ తృతీయ బహుమతి శివకుమార్ అందుకున్నారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు జహంగీరు, వెంకటస్వామి, లక్ష్మీనారాయణ, సుధారాణి, సుబ్బయ్య, నాగేశ్వరరావు, కాజా రంజిత్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసన

కందనూలు : ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు మేరకు ఏఐఎస్‌జీఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు, టీఎన్‌జీఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీష్ ఆదేశంతో టీఎస్‌జీఓస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ) ఆవరణంలో లంచ్ అవర్ ధర్నా విజయవంతంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలు సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్(ఓపీఎస్) విధానాలను పునరుద్ధరించుట, తదితర డిమాండ్ల సాధనకై లంచ్ అవర్ ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా టీఎన్‌జీఓ అధ్యక్షులు బావండ్ల వెంకటేష్, కోశాధికారి ఎండీ.షర్ఫుద్దీన్, సహాధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు నసీర్, ప్రచార కార్యదర్శి ఎం.సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు, కార్యవర్గ సభ్యులు షేక్ కరీముల్లా, బిజినపల్లి యూనిట్ ప్రెసిడెంట్ జి.చెన్నకేశవులు, నాగర్‌కర్నూల్ యూనిట్ ఉపాధ్యక్షులు కే.రామకృష్ణ, టీజీవో కోశాధికారి రాజు, మెడికల్ అండ్ హెల్త్ ఫోరం ప్రెసిడెంట్ శ్రీను, కార్యవర్గ, పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం అధ్యక్షులు రాజు, నాయకులు స్కైలాబ్, కేశవులు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాఘవేందర్ సింగ్, సుభాష్, వివిధ శాఖ ల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆడపిల్లల చదువు దేశానికే వెలుగు : అనిత

పెద్దకొత్తపల్లి : ఆడపిల్లల చదువు దేశానికి వెలుగు ఇస్తుందని అందుకోసం ప్రతి విద్యార్థిని కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉమెన్స్ హబ్ సభ్యురాలు అనిత విద్యార్థినిలకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని ఆవరణలో ఉమెన్స్ హబ్ ఆధ్వర్యంలో బేటి బచావో-బేటి పడావో అనే నినాదంతో విద్యార్థినీల సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదిలేటి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుడూ అమ్మాయిలు విద్యపై శ్రద్ధ పెట్టి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులు తెలిసో తెలియకో చిన్నతనంలో పెళ్లిళ్లు చేస్తున్నారని, తల్లిదండ్రులకు అర్థమయ్యే రీతిలో ఒప్పించి చదువులో ముందుండి మంచిర్యాంక్‌లు సాధిస్తే వారు కూడా సహకరిస్తారన్నారు. కార్యక్రమంలో ఓమేరీ సునీల, ఉపాధ్యాయులు ఎస్.పార్వతమ్మ, పి.ప్రమీల, యండీ.శాహిన్ బేగం, వి.సరలాదేవి, స్వాతి నందీశ్వర్, దేవయ్య, రాఘవేందర్, సాయి శంకర్, వెంకటస్వామి గౌడ్లు విద్యార్థినిలు పాల్గొన్నారు.

జడ్పీ సీఈఓకు సన్మానం..

వెల్దండ : నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పీ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన దేవ సహాయం, ఉప కార్యనిర్వహణ అధికారి గోపాల్‌లను జిల్లా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తుమ్మల రేవంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం వారికి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

ఎంపీడీవోగా సత్య పాల్ రెడ్డి..

వెల్దండ : ఎంపీడీవో గా సత్యపాల్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వెల్దండ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన శ్రీనివాసులు ఇటీవల బదిలీపై వనపర్తి జిల్లా అమరచింతలకు వెళ్లగా, సిద్దిపేట జిల్లా అంకన్నపేట మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిన సత్యపాల్ రెడ్డి బదిలీపై వెల్దండకు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సత్యపాల్ రెడ్డికి మండల పరిషత్ అధికారులు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛ అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డి, కార్యదర్శి గిరి గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

పెంట్లవెల్లి : మండల ఎంపీడీఓ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ వి.ప్రసన్న కుమారికి స్వాగతం పలికి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ దగ్గరికి వచ్చిన సమస్యలను ప్రజలందరికీ సమన్యాయం చేస్తూ ఎవరికీ ఇబ్బంది కలగకుండా మండల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామనని తెలిపారు. ప్రజలకు చెరువులో ఉండి తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆమె సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ, మండల, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయాత్రను జయప్రదం చేయండి

ఊరుకొండ : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాలమూరు న్యాయాత్రకు శనివారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జడ్చర్ల పట్టణంలో నిర్వహిస్తున్న కార్నర్ మీటింగ్‌కు విచ్చేస్తున్న సందర్భంగా మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వెంకటయ్య గౌడ్ పిలుపునిచ్చారు. సమావేశంలో ఊరుకొండ టౌన్ ప్రెసిడెంట్ ఎండి.అరీఫ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు పోలే గణేష్, ఇప్పపాడు కాంగ్రెస్ నాయకులు మల్లేష్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఊర్కొండ

మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, మధురెడ్డి, వసీం, ప్రశాంత్, కృష్ణ, విక్కీ, హరీష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధుల నిర్ధారణపై అవగాహన

నవ తెలంగాణ- కందనూలు



అసంక్రమిత వ్యాదుల మూడవ విడత స్క్రీనింగ్ పరీక్షలు త్వరలో ప్రారంభిస్తున్నామని, అందులో భాగంగా నాగర్‌కర్నూలు డివిజన్ పరిధిలోని పల్లె దవాఖాన వైద్య అధికారులకు, స్టాఫ్ నర్సులకు, పర్యవేక్షణ అధికారులకు అవగాహన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె.సుధాకర్ లాల్ మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్‌ను గత రెండు విడతలుగా విజయవంతంగా నిర్వహిం చామని, మళ్ళీ ఇప్పుడు మూడవ విడత ఎన్‌సీడీ స్క్రీనింగ్ పరీక్షలు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఆశాలు, ఏఎన్‌ఎంలు నిర్వహిం చేలా ప్రతి ఒక్కరికి ట్రెనింగ్ అందిస్తామన్నారు. ఈ శిక్షణాను సద్వినియోగ పరుచుకొని మన జిల్లాను ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లో ఉన్నత స్థానంలో ఉంచాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డా.అబ్దుల్ వశి అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకట్ దాస్, ఎన్‌సీడీ ప్రొగ్రాం అధికారి కృష్ణ మోహన్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్, డా.తారాసింగ్, డా.ప్రదీప్, వైద్య అధికారులు, పర్యవేక్షణ అధికారులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

కదం తొక్కిన కార్మిక లోకం

- మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి
- మోడీ ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తిన కార్మిక నేతలు



నాగర్‌కర్నూల్‌లో..



అచ్చంపేటలో..



కోడేరులో..

నవతెలంగాణ-కందనూలు

కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ ఆఫీస్ కార్యాలయం ముందు సభ నిర్వహించి అనంతరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిదేండ్ల కాలంలో కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు. దీని ఫలితంగా కార్మికుల జీవన పరిస్థితి మరింత దిగజారిందన్నారు. నల్ల చట్టాల పేరుతో లేబర్ కోడుల రద్దు పేరుతో అటు రైతాంగాన్ని ఇటు కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేయడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని వారు కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మరొకవైపు మోడీ ప్రభుత్వం రోజువారి కనీస వేతనాన్ని రూ.175గా నిర్ణయించడం కార్మికుల కష్టాన్ని పెట్టుబడుదారులకు తాకట్టు పెట్టిందన్నారు. 42 చట్టాలను నాలుగు భాగాలుగా చేసి కార్మికులు సంఘాన్ని ఏర్పాటు చేసుకునే దానికి కూడా అవకాశాలు లేకుండా చేసిందని, దీని ఫలితంగా కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగడానికి ఏమాత్రం అవకాశాలు లేకుండా చేసిందన్నారు. దేశానికి సంపద సృష్టికర్తలు పెట్టుబడుదారులని మోడీ చెప్పడం మోడీ పెట్టుబడుదారులకు వత్తాసు పలక పలకడమేనన్నారు. దేశానికి సంపద సృష్టికర్తలు కార్మిక వర్గమని కార్మిక వర్గం కష్టార్జిత ఫలితంగా దేశంలో ఆర్థిక అభివృద్ధి పెరిగింది. కానీ కార్మికుల జీవన పరిస్థితి దిగజారిందన్నారు. అందులో భాగంగా దేశంలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పంటలకు కనీసం మద్దతు ధర ఎంఎస్పి కల్పించాలని రైతులు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుంటే సమస్యలు పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం రైతులపై ఏమాత్రం కనికరం లేకుండా భాష్ప వాయు గోళాలు, రబ్బర్ బుల్లెట్లు, వాటర్ కెనాన్లు ప్రయోగిస్తూ విపరీతమైన శబ్దాలతో రైతులను భయభ్రాంతులను గురి చేస్తున్నారని వారు తీవ్రంగా మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ ఆలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడకపోతే పోతే రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వానికి పతనం తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఆనంద్ జీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యేసయ్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వార్ల వెంకటయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి కే.గీత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బండి లక్ష్మీపతి, చిన్నపాక శ్రీనివాసులు, కృష్ణాజీ, బాల మురళి, సుగుణ, పరివీణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకట రాములు, హమాలి యూనియన్ నాయకులు ధర్మయ్య, ఐకేపీ వీఓఎల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమలత, వరలక్ష్మి, కృష్ణవేణి, శకుంతల, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త బంద్‌కు మద్దతుగా నిరసన చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం విద్యను కాషాయీకరణ పేరుతో పేదలకు విద్యను దూరం చేస్తూ విద్యా వ్యవస్థను నాశనం చేసి విద్యను కార్పొరేటీకరణ చేస్తూ పేద విద్యార్థులకు విద్యను అందని ద్రాక్ష లాగా చేస్తుందున దేశవ్యాప్త బంద్‌కు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం. తారాసింగ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి, క్రాంతి, అభినయం, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమితి లక్ష్మణాచారి భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ యూనివర్సిటీలను ఉన్నత విద్యాసంస్థలను ధ్వంసం చేసే చర్యలకు పూనుకుంటుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్, ప్రేమ్‌కుమార్ అన్నారు. స్థానిక నాగర్‌కర్నూల్ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ సంపూర్ణం యూనివర్సిటీ అనుబంధ పీజీ కళాశాల నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు నరేష్, నితిన్, స్టీఫెన్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తుందని, వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.25వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మల్లేష్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణ ముందు వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి ఎల్.దేశ నాయక్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి పార్వతమ్మ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ఐద్వా నాయకురాలు నిర్మల, డీఐఎఫ్ఐ జిల్లా నాయకులు సైదులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వివిధ రంగాల అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

కోడేరు : దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా కోడేరు, రాజాపూర్, సింగాయపల్లి తదితర గ్రామాలలో గ్రామీణ బంద్‌ను ఆయా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ, సీపీఐ(ఎం) కోడేరు గ్రామ కార్యదర్శి పి.రవి, డి.శివయ్య, కే.వెంకటయ్య, వీ.రాజేష్, కే.లక్ష్మయ్య, ఎం.బిచ్చన్న, గ్రామపంచాయతీ కార్మికులు, రైతులు, కూలీలు యువకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణంలో శుక్రవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం అధ్యక్షతన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించారు. వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డి.ఈశ్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ ఐకేపీ వీఓఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్‌కుమార్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మల్లేష్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు లక్ష్మి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, రాజు, రైతు సంఘం మండల కార్యదర్శి బాలపేరు, ఆవాజ్ సంఘం జిల్లా నాయకులు సలీం, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు మండలాల కార్మికులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో గుణపాఠం తప్పదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. కార్మికులు, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కల్వకుర్తిలో కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంజనేయులు మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వానికి పోయేకాలం దగ్గర పడిందని అందుకే రైతులపై విచక్షణారహితంగా నాటి చార్జి చేయిస్తూ రాక్షసానందం పొందుతున్నారని మండిపడ్డారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వివిధ కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో..



కల్వకుర్తిలో..

వాడి వేడిగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బిజినేపల్లి

రాబోయ్యే ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా ప్రణాళిక బద్ధంగా నీటి వనరులను సమీకరించుకోవాలని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశపు హాల్లో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సభ్యుల ప్రశ్నల వర్షంతో కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని అటుపల్లి, బిజినేపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. అలాగే విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, గ్రామాల్లో పాత, ఇనుప స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను వేయాలని ఎన్నోసార్లు వినవించిన పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ సభ్యుడు మంగి విజయ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ శాఖ అధికారుల పనితీరు మారకపోతే కార్యాలయం ముందు నిరసన చేపడుతామన్నారు. అలాగే బిజినేపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలోని షాపుల ద్వారా ఆర్టీసీకి ఆదాయం వస్తున్న ప్రయాణికులకు కనీసం తాగునీటి వసతి ఏర్పాటు చేయలదేన్నారు. బస్టాండ్ ఆవరణం పందులకు ఆవాసంగా మారడుతో ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నాగర్‌కర్నూల్ బస్సు డిపో డీఎం దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ దుకాణాల్లో టెండరులో చూపిన వ్యాపారాలు చేయకుండా తమకు నచ్చిన వ్యాపారాలు చేసుకుంటూ ఆర్టీసీ ఆదాయానికి గండికొడుతున్న దుకాణందారుల లైసెన్స్ రద్దు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం వడ్డించకపోవడంతో పాటు తక్కువ ధరకు తెచ్చిన చిన్న సైజు గుడ్ల పెట్టి చిన్నారుల పొట్ట గొడుతున్నారని ఎంపీటీసీ సభ్యుడు చీర్లం బాలస్వామి అన్నారు. ఇతర శాఖల్లో ఉన్న సమస్యలపై సభ్యులు ఆయా శాఖల అధికారులను ప్రశ్నించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సభ సభ్యులు లేవనెత్తిన విద్యుత్ శాఖ సమస్యలను వెంటనే ఆయా గ్రామాలను సందర్శించి అవసరమైన పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఏఈని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా పాత బోరుమోటర్లను సిద్ధం చేసుకొని నీటి సరఫరాలో ఎలాంటి అనంతరాలు లేకుండా పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖ అధికారులు సంయుక్తం పనిచేయాలన్నారు. బిజినేపల్లి పీహెచ్‌సీలో వెంటనే వైద్యాధికారిని నియమించేలా జిల్లా కలెక్టరు, జిల్లా వైద్యాధికానికి లెటర్ రాయనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి వసతి కల్పించడంతో పాటు పందులు రాకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఆర్టీసీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి, తహసీల్దార్ జనుంపల్లి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



యువకులు రక్తదానం చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు

కందనూలు : ఆపదలో ఉన్న ప్రతి వ్యక్తికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని, రక్తదా నం ప్రాణదానంతో సమానమని ముఖ్యంగా యువకులు రక్తదానానికి ముందుకు రావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు అన్నారు. శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇటీవలే జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మెడికల్ కాలేజీ సందర్శన సమయంలో జిల్లాలో రక్త నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారన్నారు. అందుకు అనుగు ణంగానే జిల్లా న్యాయస్థానంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఆపద లో ఉన్న వారి ప్రాణాలను కాపాడే వారే రక్తదానం చేసిన వారు అవుతారన్నారు. కార్యక్ర మంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి సబిత, న్యాయమూర్తులు సబిత, మౌనిక, మమతారెడ్డి, శ్రీనిధి, బార అసోసియే షన్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రావు, కార్యదర్శి పర్వత్ రెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ రఘు, డాక్టర్ రోహిత్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వెంకట్ దాస్, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, ఆస్పత్రి వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



కన్నుల పండుగగా పాలెం వెంకన్న రథోత్సవం

నవతెలంగాణ-బిజినేపల్లి

మాఘరథ సప్తమి పర్వదినం పురస్కరించుకొని మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామి రథోత్సవం, జాతర దేవాలయంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు వేదపండిత అర్చక బృందం నిర్వహించారు. శుక్రవారం జిల్లాస్థాయి భజన మండల పోటీలు భక్తిశ్రద్ధలతో నిర్వహించి, విజేతలకు మాజీ సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజు బహుమతులను అందజేశారు. జిల్లాస్థాయి భజన పోటీల్లో ప్రథమ బహుమతి బిజినపల్లి చెందిన ఆనందగిరి భజన మండలికి రూ.8వేల, వనపర్తికి చెందిన ఉమామహేశ్వర భజన మండలికి ద్వితీయ బహుమతి రూ.6వేలు, మందాపూర్ గ్రామానికి చెందిన ఉమామహేశ్వర భజన మండలికి తృతీయ బహుమతి రూ.4వేలు, కన్సోలేషన్ బహుమతులను మహబూబ్‌నగర్ భజన మండలి గురుకుంట భజన మండలికి బి.జగన్ జనరల్ స్టార్ వారు వెయ్యి నగదు ప్రత్యేకంగా మాజీ సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజులు ఆలయ ఆవరణలో అందజేశారు. మండల స్థాయి గోవిందనామ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుతులను భవాని, వర్షిత్, శ్రీముఖిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి, ఆలయ ఈవో సిహెచ్ రంగారావు, కమిటీ సభ్యులు గాడి సురేందర్, బాలస్వామి, గోపాలస్వామి, గంధం నికిత వెంకటేష్, నారాయణరెడ్డి, గురువయ్యా చార్యులు, వెంకటేశ్వర్లు, రాధిక, పవన్, కొంకలి మధు, ఆలయ సిబ్బంది ఆర్.శివకుమార్, బాబయ్య, శ్రీవారి సేవకులు, జగదీష్, శివ, కొండమ్మ, శేఖర్, రవీందర్ రెడ్డి, వివిధ ప్రాంతాల నుండి భక్తులు మహిళలు అధికసంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.



నియోజకవర్గ సమస్యలపై గల మెత్తిన ఎమ్మెల్యే

- కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో అన్యాయం జరిగిందని ఆవేదన

నవతెలంగాణ-కల్వకుర్తి

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ సమస్యలపై శుక్రవారం అసెంబ్లీలో గళమెత్తారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆయన స్పీకర్ అనుమతితో మాట్లాడారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పేరు ఉన్నప్పటికీ ఈ ప్రాంతానికి సరైన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2017లో కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి రూ.178 కోట్లు మంజూరు చేసినప్పటికీ రైతుకు కేవలం రూ.5లక్షలు చెల్లించ కుండా నిర్లక్ష్యం చేసి ఈ పథకాన్ని పూర్తిగా నిలిపేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరేళ్లుగా కేఎల్ఐ ప్రధాన కాలువలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి దాదాపు రూ.40కోట్లు రైతులకు చెల్లించాల్సి ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. రైతులకు రావలసిన రూ.40 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి భూములు ఇచ్చిన పాపానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వెంటనే నష్టపరిహారం చెల్లించాలన్నారు.

30 పడకల ఆస్పత్రిని 10 పడకలకు మార్చేశారు..

నియోజకవర్గ పరిధిలోని ఆమనగల్లు మండల కేంద్రంలో గత 40ఏండ్లుగా కొనసాగుతున్న 30 పడకల ఆస్పత్రిని గత ప్రభుత్వం 10 పడకల ఆస్పత్రిగా మార్చిందని ఎమ్మెల్యే అసెంబ్లీలో ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు మండలాలకు ప్రధాన కూడలిగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆస్పత్రిని మరింత బలోపేతం చేసి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని నియోజకవర్గంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకంతో పాటు ఆమనగల్లు ప్రభుత్వ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తడం పట్ల నియోజక వర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

స్నేక్ క్యాచర్‌లో దిట్ట

బిజినేపల్లి : మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన జగన్ సాగర్ పాములను పట్టుకోవడంలో దిట్టగా చెప్పవచ్చు. ఎక్కడ విషపురుగులు ఉంటే అక్కడికి వెళ్లి వాటిని పట్టుకుని సురక్షిత ప్రాంతాలలో వదిలిపెట్టడం అతని బాధ్యతగా గుర్తించి వాటిని చంపకుండా అడవి మార్గంలో వదిలేస్తాడు. ఇతను ప్రస్తుతం పాలెం డిగ్రీ కాలేజీలో విద్యను అభ్యసిస్తూ ఎక్కడైనా విషసర్పాలు ఉన్నట్లు చెబితే అక్కడికి వెళ్లి వాటిని పట్టుకొని వదిలేస్తాడు. ఇలాంటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్న జగన్ సాగర్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

మట్టి వాసననాకవిత పుస్తకాన్ని ఆవిష్కరణ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చిన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ ఎడవల్లి నాగరాజు రచించిన మట్టి వాసన నా కవిత అనే పుస్తకాన్ని శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పగడాల శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పుల్‌దండి మైబుస్, స్వాములు, జి.వెం కటయ్య, యం.చంద్రయ్య బీజేహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎడవల్లి వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఈఓ

తెలకపల్లి : పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని నాగర్‌కర్నూలు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడారు. అనంతరం ఉత్తమంగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు డీఈఓ ఏఎంవో సెర్ప్ ఉద్దీన్‌లు బహుమతులు అందజేశారు. స్వయం పరిపాలనలో కె.వైష్ణవి ప్రధానోపాధ్యాయులుగా, కె.లాల్ కుమార్, ఆర్జేడీగా, వి.శ్వేత, కలెక్టర్‌గా, కె.పావని, జాయింట్ కలెక్టర్‌గా పి.పుష్పలత విధులను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లికార్జున్, ఉపాధ్యాయులు లక్ష్మీనరసింహారెడ్డి, వెంకటేష్, తేజ్యా, శివప్రసాద్, నర్సింహులు, రామకృష్ణ, మధుసూధన్ రెడ్డి, కృష్ణయ్య, రవీందర్, బాలయ్య, రంజిత్, రమాదేవి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులంబ గద్వాల
శనివారం | ఫిబ్రవరి 17, 2024 | www.navatelangana.com

గురుకుల ఉపాధ్యాయురాలుగా పియాంక ఎంపిక



నవతెలంగాణ - గట్టు
మండల పరిధిలోని తప్పెట్లమొర్సు గ్రామానికి చెందిన వి ప్రియాంక ఇటీవల వెలువడిన గురుకుల ఫలి తాల్లో సత్తా చాటింది. ఆమె మారు మూల గ్రామం నుండి గురుకులాల్లో పోస్ట్ గ్రేటర్ టీచర్ గా ఎంపికైన ందున వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

అయిజ ఎస్సైగా ఎం విజయ్ భాస్కర్



నవతెలంగాణ - అయిజ
అయిజ పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్‌గా ఎం విజయ్ భాస్కర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అనంతరం ప్రజలు సహకరించాలని కోరారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

కదం తొక్కిన కార్మికులు

- కేంద్ర ప్రభుత్వం మెడలువంచి సాధించుకుంటాం
- సమ్మెకు మద్దతు తెలిపిన వివిధ సంఘాల నాయకులు
- సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయు సంఘాలు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల
కార్మిక హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా సాధించుకు తీరుతామని సమ్మెలో పాల్గొన్న కార్మికులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శాంతినగర్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అసంఘటిత సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ, సభ నిర్వహించుకున్నారు. ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ... నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అన్ని యథావిధిగా అమలు చేయాలని, 26 వేల రూపాయలు కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని, పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ... 600 రూపాయలు కూలి ఇవ్వాలని, పట్టణ ప్రాంతంలో కూడా ఉపాధి పనిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ... నెలకు 4500 రూపాయలు జీవన భృతి ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు మోటారు ట్రాన్స్ పోర్టు రంగంలో పనిచేస్తున్న కార్లు, జీపు, లారీ, ఆటో తదితర వాహనాల డ్రైవర్ అందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, 2019 మోటార్ వాహనాల చట్టం రద్దు చేయాలని, హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలోని కార్మికులకు పెండింగ్లో ఉన్న పరిహారాలను మొత్తం వెంటనే ఇవ్వాలని ... డిమాండ్ చేశారు. ... ఈ సభలో యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ... పాల్గొని మాట్లాడారు. ... తదితరులు పాల్గొని మాట్లాడారు.

జోగులాంబ గద్వాల : మతోన్మాద కార్పొరేట్ దోపిడీపై సంఘటితంగా ముందుకు కదలాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపు ఇచ్చారు. దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె మరియు గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని పాత బస్టాండ్ తేరుమైదాన్ నుండి గాంధీ చౌక్ ర్యాలీ ... నిర్వహించారు. ... దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల లో దేశంలో 60 శాతం అసంఘటిత రంగం ... వ్యవసాయ రంగంపై సుమారు 70 శాతం ఆధారపడి ... దేశంలో చిన్న సన్నకారు రైతులు 80 శాతం ఉన్నారని ... పేర్కొన్నారు.



రైతాంగానికి భూముల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తుందని గిట్టుబాటు మద్దతు ధర చట్టం చేయాలని రైతులు పోరాటం చేస్తుంటే వారిపై పోలీసులను పెట్టి లాఠీలతో దాడి చేస్తుందని ... దేశంలో 26 వేలు రూపాయలు ... కార్మిక హరీష్ తదితరులు పాల్గొన్నారు.





దేశవ్యాప్త సమ్మె విజయవంతం



అల్లంపూర్ చౌరస్తాలో నిరసనతో.... కార్మిక వర్గం.

నవతెలంగాణ - ఉండవల్లి
ప్రజా వ్యతిరేక విధానాలపై బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కార్మిక వర్గం దేశవ్యాప్త సమ్మెను విజయవంతం నిర్వహించారు. శుక్రవారం అల్లంపూర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని నిరసనతో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

అంజనేయస్వామి జాతరలో సరితమ్మ హాజరు

- అట్టహాసంగా కబడ్డీ పోటీలు ప్రారంభం



- జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ

నవతెలంగాణ - ధరూర్
గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల ఆంజనేయస్వామి జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ... అనంతరం జాతర మహోత్సవంలో భాగంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ ప్రారంభించారు. ... బీసన్న తదితరులు ఉన్నారు.

ఆటో బంద్‌లో బీఆర్‌టీయూ మద్దతు



నవతెలంగాణ - ఇటిక్యాల
బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య గారి ఆదేశాల మేరకు బీఆర్‌టీయూ అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు ఉపేంద్ర బాబు ... ఆటో బంద్ నిర్వహించారు. ... తదితరులు ఉన్నారు.

18న సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ప్రవేశ పరీక్ష నిర్వహణ

నవతెలంగాణ - వనపర్తి
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ గిరిజన గురుకుల ప్రతిభ కళాశాలలో చేరేందుకు ఈనెల 18న ఆదివారం విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వనపర్తి జిల్లా తెలంగాణ గిరిజన గురుకుల ప్రతిభ కళాశాల ప్రిన్సిపాల్ ఐ గోవర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక పరీక్షా కేంద్రంలో 347 మంది విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూప్లలో ప్రవేశం కోసం పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. ... 18వ తేదీన ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహణ ఉంటుందని తెలిపారు. ... ఈ పరీక్ష రాయడానికి కేవలం 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు మాత్రమే హాజరుకావాలని పేర్కొన్నారు.

ఉద్యోగులు పొదుపు పాటించండి



జోగులాంబ గద్వాల: పోలీస్ సిబ్బంది విధి నిర్వహణ తో పాటు తాము పొందే జీతాలతో కుటుంబ భవిష్యత్, పిల్ల చదువులకు కోసం కొంత జీతం ను ఫైనాన్షియల్ ప్లానింగ్ చేసుకొని సేవింగ్ ఇన్వెస్ట్మెంట్ కూడా చేసుకో వాలని సాయుధ దళ డి. ఎస్పీ శ్రీ నరేందర్ రావు పోలీస్ సిబ్బందికి సూచించారు. ... శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు ... ఫైనాన్షియల్ ప్లానింగ్ మీద సేవింగ్, ఇన్వెస్ట్మెంట్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ... ఈ సందర్భంగా సాయుధ దళ డి.ఎస్పీ మాట్లాడుతూ ... పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి

నవతెలంగాణ - వనపర్తి
తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కులగణన తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం లభించిందని, తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆశించిన అభివృద్ధి ... తెలంగాణ వాల్మీకి బోయ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మంద్ల దేవన్న నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ... రాష్ట్ర వ్యాప్తంగా వాల్మీకి బోయలు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని ... వాల్మీకి జాబితాలో చేర్చాలని ... ఇవ్వాలన్నారు.

భారత్ బంద్‌కు ప్రజా సంఘాల మద్దతు



నవతెలంగాణ - అయిజ
అయిజ మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ర్యాలీ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం రైతు హక్కుల (మద్దతు ధర) కొరకు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఈ ఎం ఏ డబ్ల్యు) అయిజ. తరువాత మునిసిపల్ కార్మికులు, హమాలీ కార్మికులు, మరియు ఆశా కార్యకర్తలు అయిజ మునిసిపాలిటీ పరిధిలో కర్నూల్ రోడ్ చౌరస్తా నుండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ (గంజ్) వరకు కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ గా వెళ్లి రైతులకు సంఘీభావం తెలియజేయడం జరిగింది. ... వేతనం 26,000/- చెల్లించాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఈ ఎం ఏ డబ్ల్యు) టౌన్ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ కేంద్రం తీసుకువస్తున్న కార్మిక చట్టాల రద్దు మరియు ప్రైవేటీకరణ ను కూడా వెనక్కి తీసుకోవాలని ... ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు విజయభాస్కర్ రెడ్డి, వినోద్, యూనియన్ సభ్యులు ... మునిసిపల్ కార్మికులు, హమాలీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.